

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లూరు :ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు గుడ్లూరులో పలు అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు గుడ్లూరు – కందుకూరు రహదారి పక్కన నూతనంగా సైడ్ కాలువ నిర్మించేందుకు 25 లక్షల మిట్టపాలెం లో రహదారి అభివృద్ధి కోసం మరో 25 లక్షలు నిధులతో పనులు ప్రారంభించేందుకు స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర లాంఛనంగా ప్రారంభించారు మండలంలోని బసిరెడ్డి పాలెం లో మరో 14.67 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ఆయన ప్రారంభించారు, గుడ్లూరు లో ఎక్కడ మురుగునీరు నిల్వ లేకుండా సైడ్ కాలవలు నిర్మించడం జరుగుతుందన్నారు ప్రజల సహకారంతో గుడ్లూరు లో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. ఆయన వెంట మండల స్థాయి నాయకులు పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య ఉన్నవ్ వెంకటేశ్వర్లు చెన్నారెడ్డి మహేష్ జెనిగిర్ల నాగరాజు ఉన్నారు.

'కిసాన్' సెజ్‌పై ప్రభుత్వం కత్తి..!

◆కొత్త ఆంక్షలతో అయోమయం
◆ అనుమతుల కోసం నిరీక్షణ
◆జిల్లా యువత ఆశలపై నీళ్లు

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు. ఒకప్పుడు ఐదు సెజ్‌లు ఏర్పాటుతో ఎన్నో పరిశ్రమలు వచ్చి.. లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి దొరుకుతుందని ఆశపడ్డారు.. జిల్లా విడిపోవడంతో మేనకూరు, చిల్లకూరు, తడ, పారిశ్రామిక కేవాడలు తిరుపతి జిల్లాలో చేరాయి. కృష్ణపట్నం సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు కనిపించడం లేదు. జాతీయ రహదారి పక్కనే సుమారు 2,700 ఎకరాలు స్థలం కలిగి, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశం కావడంతో ఇక్కడ పెద్ద ఎత్తున పరిశ్రమలు రాడానికి అవకాశాలున్నాయి. ఇందుకోసం ఇఫ్కో కిసాన్ సెజ్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ అయోమయంలో పడేసింది. యువత ఆశలపైన నీళ్లు చల్లినట్లు అయింది..ప్రభుత్వం ఆంక్షలు పెట్టకుండా, అనుమతులిచ్చి పరిశ్రమలు పెట్టేలా చూడాలని యువత కోరుకుంటోంది.

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ఒకప్పుడు పరిశ్రమలు, పాడి, పంటలతో కళకళలాడిన నెల్లూరు , ఇప్పుడు పారిశ్రామికంగా వెనకడుగు వేస్తోంది. జిల్లా విడిపోవడంతో అనేక వనరులు, అవకాశాలు తగ్గిపోయాయి. 2004లో మాంబట్టు, మేనకూరు, తడ, శ్రీసిటీ, చింతవరం, కృష్ణపట్నం, రేగడ చిలక ప్రాంతాల్లో సెజ్‌లు ఏర్పాటు చేశారు. ఇక్కడ పరిశ్రమలు వచ్చి ఉంటే జిల్లా పరిస్థితి మరోలా ఉండేది. నిరుద్యోగ యువత కనిపించేవారే కాదు. పక్క జిల్లాల వారికీ అవకాశాలు దక్కేవి. మేనకూరు, తడ, శ్రీసిటీ, చింతవరం అంతా తిరుపతి జిల్లాలో కలిసిపోయింది. కృష్ణపట్నం పోర్టు, సెజ్‌లున్నాయి. ఇటీవల అదాని చేతికి వెళ్లాక కృష్ణపట్నం పోర్టులో సుమారు 15 వేల మంది కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి పోయింది.. ఎక్కడ చూసినా అభివృద్ధి చెందడానికి అవకాశాలు లేకుండా పోయాయి. ఇప్పుడు రామయపట్నం పోర్టు పేరుతో హడావుడి చేస్తున్నారు. తాము భూములు ఇచ్చేది లేదని చెప్పినా ప్రాజెక్టులు పెడుతామని , ఉద్యోగాలు , ఉపాధి దొరుకుతొందని పాత పాటే పాడుతున్నారు.

ఈ క్రమంలో పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో పథకం ద్వారా అనుమతులిచ్చి, యువతకు భరోసా కల్పించాల్సి ఉంటుంది..

కిసాన్‌సెజ్‌పైనే యువత ఆశ..!

కలకత్తా – చెన్నై జాతీయ రహదారి పక్కనే సువిశాలమైన 2,776 ఎకరాల్లో ఇఫ్కో కిసాన్‌సెజ్ ఉంది.. 40 ఏళ్ల కిందట భూసేకరణ చేసిన ఇక్కడ ప్రస్తుతం పరిశ్రమలు ఏర్పాటుకు బీజం పడుతోంది. నిరుద్యోగ యువత ఎక్కువ మంది ఉద్యోగం, ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఈ సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటుకు కృషిచేస్తామని ప్రజాప్రతినిధులు పదేపదే చెబుతున్నారు. ప్రస్తుతం 150 ఎకరాల్లో గమేషా, మరో 150 ఎకరాలు కోకో కోలా కంపెనీలు తీసుకున్నారు. గమేషా తాత్కాలికంగా నిలిచిపోగ, కోకోకోలా ప్రాసెస్‌లో ఉంది. ఇప్పటికే కలిగిరి నుంచి సెజ్ వరకు 14 కిలో మీటర్లు పైప్‌లైన్ వేశారు. ఇఫ్కో ఇక్కడ మౌలిక వసతులు కోసం రూ 870 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. తైవాన్, సింగపూర్, నుంచి పుడ్ ప్రాసెస్ కంపెనీలు, యుకె నుంచి మరో కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇక్కడ దగ్గర్లో దగదర్తి విమానాశ్రయం, రైల్వే స్టేషన్, జాతీయ రహదారి అందుబాటులో ఉండడంతో కిసాన్ సెజ్‌కు కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. అనేక పరిశ్రమలు రావడానికి సిద్ధంగా ఉన్న ఇక్కడ ఉన్న కొన్ని సమస్యలతో వెనక్కి వెళుతున్నాయని తెలుస్తోంది..

ప్రభుత్వ నిర్లక్ష్యం...పరిశ్రమలు వెనక్కి..!

పరిశ్రమల ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆదిశగా చర్యలు ఉండడం లేదు. ఈ కారణంతో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు ఆలస్యం అవుతోందని సమాచారం. 2017–2024 వరకు పబ్లిక్ ఇంటస్ట్ లిటిగేషన్ కేసులందా, ఇందులో జడ్జిమెంట్ వచ్చింది. 16 నెలల కిందట ఇక్కడ భూములను 22 ఎ కింద చేర్చారు. మాస్టర్ ప్లాన్ మార్పు చేయాలని అందుకోసం రూ 23 కోట్లు చెల్లించాలనే డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. లేఔట్, మార్కెట్, వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలు, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని సమాచారం. ఈ కారణంగా అనేక పెద్ద పరిశ్రమలు వెనక్కివ వెళ్లినట్లు తెలిసింది. ఇండస్ కాఫీ కంపెనీ సింగపూర్ వెళ్లింది. సిఆర్‌డబ్ల్యుసి , మనీ నవరత్న – ఇఫ్కో జాయింట్ వెంచర్ , ఇఫ్కో , న్యెయిస్ కంపెనీ జాయింట్ వెంచర్‌తో జలందర్‌లో పెట్టారు. ఇఫ్కో నానో ఎరువుల పరిశ్రమ బెంగళూరు తరలిపోయింది. సౌత్ కొరియా బ్యాటరీ వాహనాల తయారీ కేంద్రం యుకెలో ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ ప్రభుత్వ సహకారం పెద్దగా లేకపోవడంతోనే వచ్చే పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జిఓతో కొంత అయోమయం కనిపిస్తోంది. ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేసి, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అడుగులు వేయాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని యువత కోరుతోంది..

రోడ్డు మార్జిన్ వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డుమార్జిన్ వ్యాపారులకు కార్పొరేషన్ అధికారులు లైసెన్స్‌లు మంజూరు చేయడంతోపాటు కాకుండా గుర్తింపు కార్డులను సైతం ఇవ్వాలని, వెండింగ్ జోన్ కమిటీలు ఏర్పాటు చేయాలని రోడ్డు మార్జిన వ్యాపారస్తుల యూనియన్ రాష్ట్ర నాయకురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు యూనియన్ ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథి రోడ్డు మార్జిన వ్యాపారస్తుల యూనియన్ రాష్ట్ర నాయకురాలు విజయలక్ష్మి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కమిషనర్, పోలీసు శాఖ నుంచి ఒక అధికారి,ఒక న్యాయవాదిని సభ్యులుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబ పోషణ నిమిత్తం చిరువ్యాపారులు చేసుకొని జీవిస్తున్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, దాడులకు పాల్పడటం దారుణమన్నారు. జరి మానాలు వేయడం , మానసికంగా వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. నగరంలో నిర్వహిస్తున్న రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలో చిరువ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలనో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సిఐటియు జిల్లా

మాట్లాడుతున్న రోడ్డు మార్జిన్ వ్యాపారుల సంఘం రాష్ట్ర నాయకురాలు విజయలక్ష్మీ

ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు మార్జిన్ వ్యాపారులు సుమారుగా 15 వేల మంది ఉన్నట్లు ఒక అంచనా ఉందన్నారు. వారిలో ఎక్కువ మంది ఒంటరి మహిళలు తమ కుటుంబ పోషణ నిమిత్తం రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులుగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఈ రోడ్డుమార్జిన్ వ్యాపారస్తులకు చెంతకు చేరడం లేదన్నారు. రాజకీయ నాయకులు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారికి మాత్రమే ఈ పథకాల లబ్ది చేకూరుతుందన్నారు. నిజానికి ఎవరికైతే ఈ పథకాలు అవసరమో వారికి చేరడం లేదన్నారు.ఈ మహాసభ ద్వారా నగరంలోని రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులందరిని ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారానికి చేసే పోరాటాలకు, ఉద్యమాలకు సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సిఐటియు నగర కమిటీ కార్యదర్శి జి.నాగేశ్వరరావు, సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్, సిఐటియు నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు నాయకులు కాయంబు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో రోడ్డు మార్జిన వ్యాపారస్తుల యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీని నాయకులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఏ.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఏ.మోహన్‌లను ప్రకటించారు. వీరితో పాటు మరో 18 మంది సభ్యులతో జిల్లా నూతన కమిటీని నాయకులు ప్రకటించారు

అధ్యక్ష, కార్యదర్శులు ఎ వెంకటేశ్వర్లు, ఎ మోహన్

కరేడు రైతుల కోసం నిరవధిక దీక్ష చేస్తా..!

బిసివై అధినేత బొడే రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :కరేడు రైతుల కోసం గ్రామం నడిబొడ్డున ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని, బిసివై పార్టీ అధ్యక్షులు బొడే రామచంద్రయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన కరేడు రైతులకు మద్దతుగా గ్రామంలో పర్యటించారు. పెద్ద ఎత్తున రైతులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరేడులో అవినీతికి బీజం వైసిపి ప్రభుత్వంలోనే పడిందన్నారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా కరేడు ఉద్యమం ఆగదన్నారు. రాష్ట్రంలో లక్ష ఎకరాల భూములు తీసుకున్నారని, అక్కడ ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారో ముందు ప్రకటిం చాలన్నారు. కరేడు రైతుల ఉద్యమంలో రాష్ట్రంలోని ప్రతి రైతు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. రైతులతో చర్చలు జరపడానికి సిఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. అన్యాయానికి గురవుతున్న రైతుల పక్షాన పోరాటం చేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోతే... కోర్టులు నుంచి అనుమతి తీసుకొని రావాల్సి వచ్చిందన్నారు. బాధితులకు అండగా నిలిచే హక్కును ప్రజాస్వామ్యం కల్పించినా అందుకు అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పోలీసులను ప్రజల భద్రతకు, స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఉపయోగించాల్సింది పోయి దోపిడీ దారులు, అరాచక శక్తులకు అండగా నిలిచేందుకు వినియోగించడం దారుణ మన్నారు. పోలీసులు ప్రజలకు శాంతియుత జీవనం అందించేందుకే ఉద్యోగంలో చేరారని, అలా కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు వినియోగిస్తే వారు కూడా తిరగబడాలని పిలుపునిచ్చారు. కరేడు రైతుల నుంచి బలవంతంగా సెంటు భూమిని కూడా తీసుకోలేరని రామచంద్రయాదవ్ హెచ్చరించారు. భూసేకరణ చేసిన లక్షల ఎకరాల్లో ఎన్ని కంపెనీలు పెట్టారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇండోసోల్ కంపెనీని చంద్రబాబు సహా కొందరు టిడిపి నేతలు గజదొంగలుగా అభివర్ణించారని,అధికారంలోకి రాగానే వారిపై ప్రేమ పుట్టుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో ఇండోసోల్ కంపెనీ యజమాని అయిన విశ్వేశ్వరరెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారని టిడిపి నేతలు ప్రచారం చేశారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంతో మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారన్నారు. దాదాపు 15వేల మంది రైతులు తమ భూములను ఇచ్చారని రామచంద్రయాదవ్ తెలిపారు. అప్పట్లో ఎకరా పదిహేను వందల నుంచి రూ. 3 వేల పరిహారం ఇచ్చి తీసుకున్నార న్నారు. నేడు ఆ భూముల విలువ కోట్లలో పలుకుతోందన్నారు. కానీ ఇప్పుడు ఆ భూములతో పాటు స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరేడు రైతుల ఆవేదనను పెద్ద మనసుతో అర్థం చేసుకొని భూ సేకరణ ఆపితే చంద్రబాబుకు కరేడు సెంటర్ లోనే విగ్రహం పెట్టి పూజిస్తామని బోడె రామ చంద్రయాదవ్ ప్రకటించారు.

కరేడులో పర్యటిస్తున్న రామచంద్ర యాదవ్

'సోమశిల' నుంచి నీరు విడుదల

ప్రాజెక్టు భద్రత కోసమేనా ! -రెండు గేట్లు తెరిచారు..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

సోమశిల ప్రాజెక్టు నుంచి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నీటిని విడుదల చేశారు. ఆదివారం ఉదయం ఆయన 5,6 గేట్లు ద్వార నీటిని పెన్నాల్లోని విడుదల చేశారు. సోమశిల ప్రాజెక్టు కింద ప్రస్తుతం వరికోతలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో నీటి విడుదల అవసరం లేకపోయినా ప్రాజెక్టు భద్రత దృష్యా అధికారులు నీరు విడుదల చేశారు. సోమశిల ప్రాజెక్టులో ప్రస్తుతం 74 టిఎంసిలు నీటి నిల్వలున్నాయి. అంతకన్నా ఎక్కువ నిల్వ చేస్తే ప్రాజెక్టుకు ఇబ్బంది వస్తుందనే భయంతో అధికారులు విడుదలకు గ్రీన్ సిగ్నిల్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ఐదు జిల్లాలకంటే 150 టిఎంసిల నీటిని నిలువ చేసుకున్న సామర్థ్యం నెల్లూరు జిల్లాకే ఉందన్నారు. జలాశయం సామర్థ్యాన్ని తొలిత అనుకున్న దానికన్నా 77టిఎంసిల సామర్థ్యం వరకు పెంచినప్పటికీ కొన్ని పరిస్థితుల దష్ట్యా 74 టిఎంసిల వరకు నీటిని నిలువ చేసుకోవడం జరుగుతున్నందన్నారు.

నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఆనం

కష్ణానదిపై శ్రీశైలం ,నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ ఏర్పాటు చేయడం వల్ల రాయలసీమ, నెల్లూరుకు నీటి నిల్వకు అవకాశం ఏర్పడింది అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో పర్యటించినప్పుడు కుందునది ప్రవాహం అధికంగా ఉందని, అక్కడి నుంచి నీరు పెన్నా నదికి చేరుకుంటున్నట్లు గమనించామన్నారు. కండలేరు సామర్థ్యం 48 టిఎంసిలు ఉందని, రానున్న 15 రోజులలో కండలేరు జలాశయం పూర్తిగా సామర్థ్యం మేరకు నీరు చేరుతుందని తెలిపారు. టెంపుల్ టూరిజం పార్కుల ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. సోమశిల హై లెవల్ కెనాల్ ద్వారా 60 నుంచి 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఆయన వెంట సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, సోమశిల ఎస్ ఈ వెంకటరమణారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి పావని ఉన్నారు.

స్ఫూర్తి ప్రదాత సీతారామ్ ఏచూరి

ప్రజాశక్తి -గుడ్లూరు సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ స్ఫూర్తి ప్రదాత అని సిపిఎం గుడ్లూరు మండలం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గుడ్లూరు లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన కామ్రేడ్ సీతారామ్ ఏచూరి సంతాప సభ ఆదివారం జరిగింది. ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. మార్క్స్ సిద్ధాంతాలు ద్వారా ప్రభావితం అయిన ఏచూరి దోపిడి, అవినీతి లేని సమసమాజ పాలన కాంక్షిం చారన్నారు. అందుకోసం అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. మద్దిశెట్టి జలాలతోటి దామ కష్ణయ్య సిపిఎం కార్యదర్శిలు కొట్టే వెంకయ్య గుత్తి మల్లికార్జున మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుంకర విజయలక్ష్మి మల్లేశ్వరి అనూష సైమన్ బాలకోటయ్య శ్రీనివాసులు రెడ్డి సీతారాం నారాయణ సిద్దయ్య తిరుమలరావు పొట్లూరి రామచంద్రయ్య ఆమోసు రంగ సాయి అంకమ్మరావు సిద్దయ్య పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు :కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను నమ్మించి మో సం చేసిందని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు కె. సురేష్, మారుబోయిన రాజాలు విమర్శిం చారు ఆదివారం మండలం నరుకూరులో వారు మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు కార ణంగా నష్టపోయిన రాష్ట్రం లోని 13 లక్షల ఆటో డ్రైవర్ల లందరికీ సంవత్సరానికి రూ.15 వేలు వంతున ఆర్థిక స హాయం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు కేవలం ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేయడం ఆటో డ్రైవర్లను మోసం చేయడమేనని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోరుతూ 18న జరిగే చలో విజ యవాడ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని సురేష్, రాజాలు పిలుపునిచ్చారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి దశలవారీ పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు :చింతారెడ్డిపాళెం జాతీయ రహదారి జంక్షన్ ప్రాంతంలో ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ అధికారులుఅక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అండర్‌పాస్ బ్రిడ్జి సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం చింతారెడ్డిపాళెం జంక్షన్ ప్రాంతంలోని జాతీయ రహదారికి సమీపంలో అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ బృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. సాధన కమిటీ కన్వీనం ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో ఫ్లైవోర్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. దీనిపై ఇప్పటికే పలు మార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఉన్నతాధి కారులను కలిసి వినతిపత్రాలు అందజేశామన్నారు. బాలాజీనగర్, జగదీష్ నగర్, రాంజీన గర్, చింతారెడ్డి పాళెం,యలదిన్నెవారిపాళెం, చిల్డ్రన్స్ పార్కు, ఆదిత్యానగర్ తదితర ప్రాంతాలకు ఈ మార్గం మీదుగా ప్రజలు నిత్యం వెళ్తుంటా రన్నారు. వైద్యచికిత్సల నిమిత్తం నారాయణ, మెడికవర్ వైద్యశాలలకు వెళ్లే వారు అనేక మంది ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటారన్నారు. ఈ జాతీయ రహదారి నుంచి భారీ వాహనాలు అతి వేగంగా ప్రయాణ స్తుంటా యన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న తరుణంలో జాతీయరహదారి సంస్థ బ్లాక్ స్పాట్గా గుర్తించి ఫైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వానికి సూచనలు చేసిందన్నారు. ఆ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిం చేందుకు అంగీకరించినప్పటికీ కొన్ని రాజకీయ కారణాల వల్ల మరో ప్రాంతానికి తరలించారన్నారు. 15 ఏళ్ల నుంచి ఈ సమస్యపై ప్రజలు పోరా టం చేస్తున్నా ప్రభుత్వం స్పందిం చకపో వడం దారుణమన్నారు. కొట్టే రాంమూర్తి మాట్లా డుతూ అక్కడ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తమ కమిటీ ఆధ్వర్యంలో దశల వారీ పోరా టాలు చేస్తామన్నారు. బిఎస్ ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగి సుధాకర్ మాట్లాడారు. సాధన కమిటీ సభ్యులు రమణయ్య, శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్ల నాయుడు, సంపూర్ణ, ప్రసాద్, వేణు, పరసురామిరెడ్డి, బసిరెడ్డి నారాయణరెడ్డి, ఎస్.శివరాం, రాజేష్, రామకృష్ణ, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు

రణభేరి యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేటి నుంచి రణభేరి యాత్ర : యుటిఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు

విద్యారంగ సమస్యలు, ఆర్థిక బకాయిల సాధనకు ఉద్యోగుల్లో చైతన్యం నింపేందుకు ఈనెల 15 నుండి 19 వరకు యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా రణభేరి యాత్రలు నిర్వహించనుంది. అందులో భాగంగా కందుకూరు పట్టణానికి ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు రణభేరి యాత్ర చేరుకుంటుందని, ఆ యాత్రలో ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, యు.టి.ఎఫ్ అభిమానులు పాల్గొని పట్టణంలో నిర్వహించే బైకు ర్యాలీని విజయవంతం చేయాలని యు.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కందుకూరు యు.టి.ఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వలే ఈ ప్రభుత్వంకరువు భత్యాన్ని చెల్లించలేదన్నారు. ప్రాంతీయ మండలాల అధ్యక్ష కార్యదర్శులు దామా కొండప నాయుడు, చిత్తారు వెంకటేశ్వర్లు,మన్నం మాధవరావు, మక్కెన రమేష్ బాబు, గొట్టిపాటి మాధవరావు, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, గొర్రెపాటి మధుసూదన్ రావు, పొందూరు మురళీకష్ణ ఉన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని అన్నీ గ్రామాల్లో నేటి నుంచి ఆక్టోబర్15 వరకు జాతీయ గాలి కుంటు నివారణ కార్యక్రమాన్ని పురష్కరించుకుని పశువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు కందుకూరు సహయసంచాలకులు జె చంద్రమోహన్ తెలిపారు. గ్రామాల వారీగే షెడ్యూల్‌ను ఆయన వెల్లడించారు. పశుపోషకులు సద్వినియోగం చేసుకువాలని ఆయన కోరారు.

ఎపిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : ఎపిటిఎఫ్ సమావేశం ఆదివారం ఇక్కడ జరిగింది. మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి మెహరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా టి బాలకోటయ్య, ఉపాధ్యక్షులుగాయు శ్రీనివాస రావు, కె వెంకటేశ్వర్లు, ఎస్ రోజ లీలా, కార్యదర్శులుగా ఎస్ఎం హబీబ్, పి ప్రసాద్, ఎస్‌కె ఆషా, ఎస్‌కె జిలాని బాషా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్‌ను కూడా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎ వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీ లకులుగా జి కష్ణయ్య మాజరాయ్యరు.

యువకుడిపై కత్తితో దాడి

నెల్లూరు :ఐదో నగర పోలీసు స్టేషన్ పరిధిలోని నిప్పో సెంటర్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి తరువాత కొందరు గుర్తు తెలియని యువకులు శివాజి అనే (19) యువకుడి పై కత్తులతో దాడికి తెగబడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న వేదాయపాళెం పోలీస్టేషన్ సిఐ శ్రీనివాసరావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకోని కత్తిదాడిలో తీవ్రంగా గాయపడిన శివాజికి వైద్యచికిత్సల నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. అత్యవసర విభాగంలో కత్తిదాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్సలు నిమిత్తం ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. రాత్రి సమయంలో పోలీసు గస్తీ సరిగా లేక పోవడం కారణంగా అల్లరి మూకల చేష్టలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, అందు వల్లనే ఐదో నగర పోలీసు స్టేషన్ పరిధిలో వరస ఘటనలు చోటు చేసు కుంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలు నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించనున్న అంజిత వేజండ్లకు సవాల్ గా మారనున్నాయి.

చీకటి చట్టాలపై ఉద్యమం : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో కందుకూరు ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో మూడో మహాసభ జి సురేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ అయ్యపరెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ప్రభుత్వ సంస్థలపై కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చీకటి చట్టాలపై కార్మికులు ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రమణ్యం మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న వివక్షతను పోరాటాల ద్వారా నిలువరించాలని కార్మికులకు దిశ నిర్దేశం చేశారు. నెల్లూరు రీజియన్‌కార్యదర్శి ఏ కష్ణయ్య మాట్లాడుతూ డిపో సమస్యలపై డిఎంకి వినతిపత్రం ఇచ్చి తమకు ఒక కాఫీ పంపితే నెల్లూరు ఆర్‌ఎంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దానికి కషి చేస్తామని కార్మికులకు భరోసా ఇచ్చారు. మిగిలిన నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ నాయకులు

నూతన కమిటీ ఎన్నిక

కందుకూరు డిపో ఎస్‌డబ్ల్యుఎఫ్ కమిటీ అధ్యక్షులు డి మాల కొండయ్య, కార్యదర్శి దాసరి రమణయ్య, కోశాధికారి ఎస్ కె రబ్బాని ఉపాధ్యక్షులు, జి సురేష్, ఎస్కే సుల్తాన్ భాష, సహాయ కార్యదర్శులు కె నీరజ, ఎస్ మహేంద్ర, గౌరవ అధ్యక్షులు ఎఎస్ రావు, ప్రచార కార్యదర్శి. కెఎస్ రావు. కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, వె వెంగళరావు. ఎస్‌కె బాబు. ఐవియల్ దేవి. బివి సుజాతలను ఎన్నుకోవడం జరిగినది. జోనల్ నాయకులు. ఎస్‌కె ఖాజావలి. డి మల్లికార్జున రావు. కె నాగేంద్రరావు, కావలి డిపో కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, నెల్లూరు టు డిపో అధ్యక్ష కార్యదర్శులు జి శీనయ్య ,దేవరపల్లి రమణయ్య ,కందుకూరు పట్టణ సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్కే గౌస్ పాల్గొన్నారు.

యుపిహెచ్‌సి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి కూటమి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సింహాచలం డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సింహాచలం, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె.అజయ్‌కుమార్ , యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.సతీష్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యుపిహెచ్‌సి ఉద్యోగులను నేరుగా రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.104 ఉద్యోగుల వర్కింగ్ ప్రెసిండెట్ ఏ.వాసు, బి.జయరాం, యుపిహెచ్‌సి స్టాఫ్ నర్సులు, ల్యాబ్‌టెక్నిషియన్లు, ఫార్మసిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, శానిటరీ అటెండెంట్లు, జిల్లా కమిటీ ప్రతినిధులు హజరైయ్యారు.



నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్. సాయితేజ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.రూపేంద్ర, కోశాధికారిగా పి.శ్రీనివాసులు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.స్రవంతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.చెన్నకేశవ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.పవన్, ఉపాధ్యక్షులుగా ఎం.కవిత, ఎం.స్రవంతి, జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కె అఫ్రాజ్, కెవి.ప్రసాద్, ఎ.నాగరాజమ్మలను ఎన్నుకున్నారు.

దోమలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి : దోమల నిర్మూలనకు పరిసరాల పరిశుభ్రతే పాఠ పత్రాన్ని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. కావలి పట్టణంలోని బి.పి.ఎస్. సెంటర్ వద్ద కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన దోమలు వ్యాప్తి చేసే వ్యాధులు-దోమల నిర్మూలన చర్యలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి పట్టణ ప్రముఖ వైద్యులు, పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ "కీటక జనిత వ్యాధులు-నివారణ మార్గాలు" అనకరపత్రాన్ని ఆవిష్కరించారు. పట్టణ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు.నారాయణ, శ్రీకర్. వెంకయ్య, ఎస్.కె. ఖాదర్ భాషా, సి.కల్లయ్య, కార్యదర్శి సి.శారద, యు.టి.ఎఫ్. మాజీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, వి.వి. మాధవ, జెవివి సీనియర్ నాయకులు బి.కృష్ణారెడ్డి, జెవివి కార్యవర్గ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, అమిరెడ్డి. హజరత్తయ్య, ఎం.వి.ఎస్. ప్రసాదరావు, ఎస్.కె.జమీర్, రిటైర్డ్ డ్రైవ్ ఆర్.పి.ఎఫ్. ఎస్ఐ పసుపులేటి.బాబూరావు, రిటైర్డ్ ఆంధ్ర ఉపాధ్యాయులు చేవులముప్పలయ్య పాల్గొన్నారు.

కోడిపందెం స్థావరంపై దాడి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పరిధిలోని పెన్నానది ఒడ్డున రహస్యంగా జరుగుతున్న కోడిపందెం స్థావరంపై పోలీసులు ఆదివారం మెరుపు దాడి చేశారు. స్థానికంగా కొన్ని రోజులుగా పందేల ముఠాలు చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని గూఢచారి సమాచారం అందుకున్న కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తన సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి చేపట్టారు. ఆకస్మాత్తుగా ముట్టడించిన పోలీసులు అక్కడ పందేలు ఆడుతున్న ఐదుగురిని పట్టుకుని అరెస్ట్ చేశారు. దాడి సమయంలో 8మోటార్ బైకులు, 1 ఆటో, మూడు పందేలకు ఉపయోగిస్తున్న కోడి పుంజులు, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌తో పాటు పోలీసు సిబ్బంది వేణు, సునీల్, హోమ్ గార్డు వేణు పాల్గొన్నారు. స్థానికంగా కోడి పందేలు పెరగడం వల్ల జూదపు అలవాటు, అప్పులు, కుటుంబ కలహాలు, గొడవలు ఎక్కువవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు మరింత కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

హాస్పిటల్‌లో ఎంఎల్ఎ సందర్శన

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల కేంద్రంలో మాజీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ మాసిలామణి ఆధ్వర్యంలో నడుస్తున్న మాసిలామణి చిన్నపిల్లల ప్రయివేట్ హాస్పిటల్‌ను ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రజలకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. చక్కటి వాతావరణంలో చిన్న పిల్లలకు నామమాత్రపు ఖర్చులతో సేవలు అందిస్తున్న మాసిలామణిని ఎంఎల్ఎ అభినందించారు. వింజమూరు పట్టణంలో కార్పొరేట్‌స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడానికి, జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ విజ్ఞానిని హాస్పిటల్‌లో ఎంఎల్ఎ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన విశ్వోత్సవ్-25

ప్రజాశక్తి-కావలి : యువతలోని సాంకేతిక, సాంస్కృతిక ప్రతిభను వెలికి తీసేందుకు ఉద్దేశించిన జాతీయస్థాయి సదస్సును ఆదివారం ప్రారంభించారు. ఇందులో సంస్థ మేనేజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉద్దేశించి ప్రసంగించారు. మొత్తం 1200మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలలో తమ సాంకేతిక ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్ తెలియజేశారు. జిల్లాలోని దాదాపు అన్ని కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించేందుకు ఉత్సాహం చూపినట్లు కన్వీనర్ డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ నగదుబహుమతులు అందించినట్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. నిర్వాహకులను ఛైర్మన్ డొడ్ల విద్యార్థులకు రెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లిఖిత్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి కోరారు.

హోరాహోరీగా టెన్నిస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కావలి : పులివర్తి ప్రసాదనాయుడు, వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నిస్ డబుల్ టోర్నమెంట్ జవహర్ భారతి క్రీడా ప్రాంగణం, విట్స్ ప్రాంగణంలో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 50 సంవత్సరాల పైబడిన విభాగంలో విన్నర్స్‌గా ప్రసాద్ రెడ్డి, వంశీ రన్నర్స్‌గా నిలిచారు. నెల్లూరుకు చెందిన శివకుమార్ రెడ్డి, చక్రి 40 సంవత్సరాల విభాగం లోపు విన్నర్స్‌గా నెల్లూరుకు చెందిన నిరీష్, నిరంజన్ రెడ్డి గెలుపొందారు. రన్నర్స్‌గా శ్రీనివాసులు రెడ్డి రాంబాబు నిలిచారు. 40 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో విన్నర్స్‌గా మణికంఠ జగదీష్, గెలుపొందారు, రన్నర్స్‌గా లిఖిత్ రెడ్డి, గిరీలు బహుమతులు అందుకున్నారు. ఈ విషయం పులివర్తి భాస్కర్ రెడ్డి రాజకుమార్ రెడ్డి తెలియజేశారు.

సోమశిల నీటిని విడుదల చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని రైతుల కోసం సోమశిల నీటిని విడుదల చేయాలని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం వైసిపి మండల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమశిల జలాశయం నిండుకుండ లా ఉందని, సోమశిల నీటిని వృథాగా సముద్రానికి వదలకుండా నీటిని కావలి కాలువకు వదిలి కావలి కాలువ ద్వారా దగదర్తి, బోగోలు, కావలి మండలాల పరిధిలోని దగదర్తి, ముంగమూరు కాలువ పరిధిలోకి వచ్చే చెరువులకు నీటిని విడుదలచేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి-కావలి : కావలి శాఖ గ్రంథాలయంలో "చదవటం మాకిష్టం కార్యక్రమం", స్వాతంత్ర్య సమర యోధులు, పత్రికా రచయిత, సాహితీకారులు గ్రంథాలయోద్యమకారులు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు 142వ జయంతి కార్యక్రమం ఆదివారం శాఖాగ్రంథాలయాధికారిణి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గాడిచర్ల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించయారు. ఈ కార్యక్రమానికి శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సోషల్ వర్కర్ ఎం.మాలకొండా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమ రావు స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సాహితీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయకుడిగా ఆయన తెలుగుజాతికి బహుముఖ సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు బొమ్మల కోటేశ్వరి, ఎస్.సునీత, సబ్‌జైలు కానిస్టేబుల్ బి.చలపతి రావు, యూట్యూబర్ కె.రమణ, గుంటి అశోక్, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ

ప్రజాశక్తి-కోవూరు : పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలో ఉన్న 1.63 లక్షల కుటుంబాలకు యూనివర్సల్ హెల్త్ పాలసీ పథకం వర్తిస్తుందని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలియజేశారు. కోవూరులోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన వైద్య సేవలను, ప్రజలకు ఉచితంగా అందించాలనే ఆలోచనతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అధికారులను 10 రాష్ట్రాలకు పంపించి, అక్కడ అమలవుతున్న వైద్య సేవలను అధ్యయనం చేయించారని తెలిపారు. అదేవిధంగా అనేక మంది ప్రముఖుల సూచనలు, సలహాలు తీసుకొని ఎన్‌టిఆర్ వైద్య సేవ స్థానంలో యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఈ పాలసీలో ఆదాయంతో సంబంధం లేకుండా, రాష్ట్రంలో ఉన్న ప్రతివ్యక్తికి ఉచితవైద్యం అందించబడుతుందన్నారు. ఈ పాలసీ క్రింద రాష్ట్రంలో ఉన్న 1.63 కోట్ల కుటుంబాలకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. ఈ పథకంపై వైసిపి నాయకులు పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నారని ఎవరూ నమ్మొద్దన్నారు.

కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ ఏదీ.?

ప్రజాశక్తి-ముత్తుకూరు

గత వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యమైన కంటైనర్ టెర్మినల్ వ్యవస్థను తాము అధికారంలోకి వస్తే పునరుద్ధరణ చేస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం కంటైనర్ టెర్మినల్ ఏమైందో సమాధానం చెప్పాలని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రం శ్రామిక భవనంలో సిఐటియు 5వ మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు సిఐటియు మండల ఉపాధ్యక్షులు కల్తూరి నాగరాజు అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు మహాసభను ప్రారంభించి ఉపన్యాసం చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య కార్మికులారా కదలి రండి అంటూ డప్పు వాయించి ప్రజాగళం వినిపించారు. పార్టీ జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందలకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మహాసభను ఉద్దేశించి జిల్లా సిఐటియు అధ్యక్షులు మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టులో కార్మికులకు బోనస్, ఇంక్రిమెంట్లు, సమాన పనికి సమాన వేతనం లాంటి అంశాల పైన పోరాటం చేస్తే తప్ప యాజమాన్యం న్యాయం చేయడం లేదని ఆయన విమర్శించారు. కంటైనర్ టెర్మినల్ విషయంలో అప్పటి మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి మూలంగా మూత పడిందని ఆరోపించిన ప్రస్తుత ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కంటైనర్ టెర్మినల్‌ను తెరిపించాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు డిమాండ్ చేశారు. సోమిరెడ్డి, కాకాణి పరస్పరం ఆరోపణలు మానుకొని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్మికులు గొంతెత్తి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొస్తే తమిళనాడు రాష్ట్రం వ్యతిరేకించగా చంద్రబాబు ప్రభుత్వం ఆమోదిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు రోజుకు రూ.275 వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించు కుంటూ ఉన్నారని విమర్శించారు. వలస కార్మికులకు కనీసం సదుపాయాలు కూడా లేకుండా చూస్తున్నారని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఆక్వారంగం దెబ్బతినే పరిస్థితి వచ్చిందని ఆక్వా రైతులతో పాటు అక్కడ కార్మికులకు కూడా రోడ్డున పడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌పై పోరాటం చేస్తామన్నారు. కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ అధ్యక్షుడు గడ్డం అంకయ్య మాట్లాడారు. ఎపి జెన్కో థర్మల్ కేంద్రంలో ఖాళీగా ఉన్న 350 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతులు, మహిళలు, కార్మికులతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు. అదేవిధంగా కప్పల దొరువు వద్ద నూతనంగా ఏర్పాటై ఉన్న ఎటిఎస్, కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని క్లస్టర్ అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నక్కా రాధయ్య, విద్యుత్ కార్మిక సంఘం నాయకులు కే రామయ్య మాట్లాడారు. అనంతరం మండల సిఐటియు నూతన కమిటీ 25 మందితో ఎన్నికైంది. గోడ భాస్కర్ (కన్వీనర్) షేక్ మస్తాన్ షా (కో కన్వీనర్) ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎపి జెన్కో జెఎసి నాయకులు నక్కా శాంప్రసాద్, మండల రైతు సంఘం కార్యదర్శి బ్రహ్మదేవి మోహన్ రావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు గీతాదేవి, రాజేశ్వరి, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు వెంకమ్మ, అలివేలు, కార్మికులు, ప్రజా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో భవన నిర్మాణ కార్మికుల మండల మహాసభ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులకు పని కల్పించాలని, ఇసుక ఉచితంగా అందజేయాలని, కార్మికుడు పని చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోతే కార్మికుడికి ఎక్స్ గ్రేసియో రూ.10 లక్షలు ఇవ్వాలని, కార్మిక శాఖలో ఉన్న డబ్బు కార్మికులకే ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ రద్దుచేసి ఏ ఒక్క పథకం ఆందకుండా చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మికులపై పక్షపాత వైఖరి చూపిస్తుందన్నారు. గతంలో ఉన్న సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ క్లెయిమ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి రైతుసంఘం నాయకులు మూలి వెంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రతి కార్మికున్ని ఆదుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ రైతులు కూలీ రైతులు అందరూ కార్మికులే వ్యవసాయం లేక వలసలు పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రహమతుల్లా పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బత్తల రత్నయ్య అధ్యక్షులుగా దేవుండ్ల వెంకట రమణయ్య, కార్యదర్శి దండు జాన్సన్, ఉపాధ్యక్షుడు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కన్నెమరకల ప్రసాద్, కోశాధికారి కోలకానీ విజయకుమార్, కమిటీ సభ్యులుగా షేక్.నజీర్, బత్తల చిన్నతిరుపాలు, మన్నేపల్లి వెంకటేష్, డబ్బు కొట్టు రమణయ్య, పలు గ్రామాలభవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో విష జ్వరాలతో కలకలంతో వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఆదివారం గురుకుల పాఠశాల ప్రాంగణంలో మున్సిపల్ కార్మికుల నీటి గుంతలను పూడ్చివేశారు. దోమల నివారణకు ఫాంగింగ్ చేయించారు. పాఠశాల ఆవరణంలో దోమల ఉత్పత్తి చెందకుండా నివారణ చేపట్టారు. అక్కడ ఉన్న చెత్త ఇతర పదార్థాలను తీసి వేయించారు. పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండే విధంగా చేయించారు.

నవోదయ వైస్ ప్రిన్సిపల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థి మహేష్‌పై దాడి చేసి రక్త గాయాలతో బాత్రూంలో బంధించడం అమానుషం అని ఆంధ్ర విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహంతి రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి నవోదయ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్‌ను విద్యార్థులను ఎందుకు చిత్ర హింసలకు గురి చేస్తున్నారో తెలపాలని గట్టిగా నిలదీయడంతో ప్రిన్సిపాల్ నోరు మెదపకుండా ఉండిపోయారని తెలిపారు. గతంలో పలువురు విద్యార్థులను ఇలానే వేధించారన్నారు. దాంతో ఆగ్రహించిన విద్యార్థి సంఘం నాయకులు, తల్లిదండ్రులు విద్యార్థులకు న్యాయం చేయాలని, వైస్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ ఆందోళనలు నిర్వహించారు. విద్యాలయంలో పలు సమస్యలు ఉన్నాయని వైస్ ప్రిన్సిపాల్‌కు వివరించినా పట్టించుకునే వారు కాదన్నారు. ఈ ఘటనలో వైస్ ప్రిన్సిపాల్ పెత్తన స్వామిని సస్పెండ్ చేస్తూ నవోదయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్ ఫ్యాక్స్ ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేశామని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస రావు తెలిపారు. అలాగే విద్యార్థులకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

'యుటిఎఫ్ రణభేరి' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-వింజమూరు

యుటిఎఫ్ రణభేరి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ తెలియజేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తూ కార్యకర్తల సన్నాహ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు ప్రజలకు అందడానికి వారధులు అయిన ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించిదన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో నష్టపోయారని ఈ ప్రభుత్వం సైతం ఏర్పడి 14 నెలలు పూర్తయిన పి.ఆర్.సి.డి ఎ ఐ ఆర్ తదితర సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అలాగే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 17వ తేదీన వింజమూరులో చేపట్టే రణభేరి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెంచులబాబు, వెంకటేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, పరమేశ్వరరావు, సుబ్బారావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కాపాడుకుందాం..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వ్యవసాయాన్ని కాపాడేందుకు రైతన్నలు ముందుకు రావాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు పంచాయతీ శ్రీరంగ రాజపురం గ్రామంలో ఆదివారం ఎపి రైతుసంఘం మండల మహాసభ కార్యక్రమం రైతుసంఘం మండల కార్యదర్శి పుత్తేటి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు పాల్గొన్నారు. ముందుగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూలి వెంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3లక్షల 50,000 ఎకరాలకు వరిసాగు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు సంతోషంగా వరి సాగు వేయడం ప్రారంభించగా తొలిదశలోనే యూరియా సమస్యలను ఎదుర్కొంటూ పంటను పండిస్తే రైతులను నట్టేట ముంచి కనీసం మద్దతు ధర కూడా ప్రభుత్వం అందించలేదని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని దళారుల పాలు కానివ్వకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి ఉంటే రైతుకు గిట్టుబాటు ధర ఉండేదన్నారు. అనంతరం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ మన భూములను కాపాడుకునేందుకు జిల్లాలోని ప్రతి గ్రామంలోని రైతులు కరేడు రైతులకు మద్దతు నివ్వాలని రైతులకు అవగాహన కల్పించేందుకు సంఘం నాయకులు ముందుకు రావాలని ఆయన కోరారు. మండల పరిధిలోని గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించేందుకు సభను ఏర్పాటు చేయాలని మండల రైతుసంఘం నాయకులను ఆయన కోరారు. అనంతరం నూతన రైతు సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. రైతుసంఘం మండల అధ్యక్షులుగా గండవరపు ప్రవీణ్, కార్యదర్శిగా పుత్తేటి మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా పోతంశెట్టి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా వంజివాక కృష్ణ ప్రసాద్, ఆఫీస్ బేరర్స్‌గా 5మందితో కలిపి మొత్తం10 మంది సభ్యులను నూతన రైతుసంఘం మండల కమిటీ గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సెక్రటరీ సభ్యులు గండవరపు శ్రీనివాసులు, మండల రైతుసంఘం అధ్యక్షులు బిల్లా రఘురామయ్య, గండవరపు మల్లికార్జున, గరికపాటి సురేష్, రైతులు, కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మూలి వెంగయ్య

వ్యకాసంను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-విడవలూరు

దేశంలో రాష్ట్రంలో వ్యవసాయ కూలీల పని దినాలు పడిపోవడం ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు జరగపోవడం పేదలు బాగా కష్టాలు అనుభవిస్తున్నారని దానికి పరిష్కారం వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం కావాలని వ్యకాసం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. దానికి కౌలు రైతుసంఘం నాయకులు కుడుముల మోహన్ అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ కార్మికులందరూ ఏకమై వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌలు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఏకమై వారి సమస్యల మీద పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తలారి సురేష్, బండ్ల రమేష్, మడపర్తి అంకయ్య, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఏడుగురు తోటి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మోడె గుంట రామచంద్రయ్య. అధ్యక్షులుగా నారు వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న జొన్నలగడ్డ వెంకమరాజు

భూమిలో నుంచి వింత శబ్దాలు

- స్థానికుల్లో ఆందోళన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో మాగుంట పార్వతమ్మ లే అవుట్‌లో ఆదివారం మధ్యాహ్నం భూమి నుండి భారీగా వింత శబ్దాలు వినిపించాయి. ఇళ్లపై ఏదో పడుతున్నట్లుగా ఉండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంట్లోనుండి భయంతో బయటకు పరుగులు తీశారు. మధ్యాహ్నం 2.50 నుండి 3.20 గంటల మధ్య ఈ శబ్దాలు వినిపించాయని, స్థానికులు తెలిపారు. కొంత సేపటికి శబ్దాలు ఆగిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని శబ్దాల మూలాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. మాగుంట లేఔట్ లో ఓ.ఎన్.జి.సి. చేపడుతున్న భూగర్భ నమూనాల సేకరణ పనుల కారణంగా వింత శబ్దాలు ఏర్పడ్డాయని, సంస్థ ప్రతినిధులు తెలిపారు. మిషన్ అన్వేషణలో భాగంగా సదరు పనులు జరుగుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు.

దళిత రణభేరికి బిఎస్‌పి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ ఆదేశాల మేరకు 24వ తేదీ విజయవాడ హెడ్ క్వార్టర్‌లో దళిత రణభేరి నిరసన కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని బిఎస్‌పి కార్యాలయంలో దళిత రణభేరి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అనంతసాగరం మండల కన్వీనర్‌గా మారెళ్ళ ప్రసాద్‌ని, ఆత్మకూరు మున్సిపల్ 13వ వార్డు అధ్యక్షులుగా ఉదయగిరి చిన్నయ్యను నియమించారు. కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ టి.కృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుర్రా శేషాద్రి, నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ జ్యోతి శ్రీనివాసులు, వెండిపల్లి పెంచలయ్య, 13వ వార్డు ఇన్‌ఛార్జ్ జంగం రవీంద్రుడు, చేజర్ల మండల కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యుత్ లైన్‌ను తొలగించండి..

ప్రజాశక్తి-జలదంకి

తమ నివాసాలపై ఏర్పాటైన లెవెన్ కె.వి. విద్యుత్ వైర్లు తొలగించి తమకు రక్షణ కల్పించాలని అన్నవరం అరుంధతీయవాడకు చెందిన పెద్దలు ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు విజ్ఞప్తి చేశారు. చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చైర్మన్ అన్నవరం ప్రధాన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అరుంధతి వాడ పెద్దలంతా ఎంఎల్ఎను కలిసి తమగోడు వెళ్లబోసుకున్నారు. సుదీర్ఘకాలంగా తమ నివాసాలపై ఏర్పాటైన 11 కెవి విద్యుత్ వైర్ల వల్ల తాము నిత్యం ప్రాణ సంకటంతో బిక్కుబిక్కుమంటూ బతుకు లీడిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు నాయకులు మారిన ఇప్పటివరకు తమ గోడు పట్టించుకున్న వారే లేరని వాపోయారు. వర్షాలప్పుడు తమఇళ్ల పైన విద్యుత్ సరఫరా జరుగుతుందని, తడిసిన ఇళ్లను తాగితే విద్యుత్ షాక్కు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదుర గాలులకు స్తంభాలు ఎప్పుడు కూలిపోతాయని భయం గుప్పెట్లో బతకు లీడుస్తున్నామని తమ గోడు వెలిబుచ్చారు. వర్షాకాలంలో ఎలాంటి దుస్సంఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి దుర్వార్తలు వినాల్సి వస్తోందని కునారిల్లుతున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్తులైన మార్పుకు చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను మార్చేందుకు ఏర్పాట్లు చేస్తానని వారికి హామీ ఇచ్చారు.



ఎంఎల్ఎకు సమస్యను విన్నవించుకుంటున్న గ్రామస్తులు

ఘనంగా సర్వోత్తమరావు జయంతి

ప్రజాశక్తి-కోవూరు : గ్రంథాలయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని స్థానిక గ్రంథాల యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగి సత్య నారాయణ రావు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

స్థానిక రెడ్‌క్రాస్ రక్త భవనం ఆవరణంలో పెళ్లకూరు చాగణం లలితమ్మ, భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కావలిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయ ఆధ్వర్యంలో కావలిలో ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సిఇఒ సీతారామ నాయుడు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి ఆరోగ్య సమస్యలకు సీనియర్ నేత్ర వైద్య నిపుణులైన అనుభవం ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కావలి మండలం పరిసర గ్రామాల నుంచి వచ్చిన 200మంది కంటి జబ్బులతో బాధపడే వారికి పరీక్షలను ఉచితంగా నిర్వహంచి 60మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. 80 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 40మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, కే.హరినారప రెడ్డి, ప్రసాద్ ట్రస్ట్ ఏ.ఓ.కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది వినోద్, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 583 of 2024

Between:
Mr. Kathi Sandeep Reddy @ Sandeep Reddy @ Sandeep.K ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S. Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.40,00,000/- and the same is posted for your appearance on 14-10-2025.

You are advised to appear on 14-10-2025 at about 10.30 a.m. before the said Court.

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 593 of 2024

Between:
Mr. Bhupendra Singh @ Bhupendra ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.3,00,000/- and the same is posted for your appearance on 07-11-2025.

You are advised to appear on 07-11-2025 at about 10.30 a.m. before the said Court

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 589 of 2024

Between:
Smt. Penta Pavani @ Pavani ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance on 23-10-2025.

You are advised to appear on 23-10-2025 at about 10.30 a.m. before the said Court

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456